భక్తి శ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు



రంజాన్ ప్రత్యేక ప్రార్థనకు ఈద్గాకు వస్తున్న ముస్లింలు



ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న బాలినేని ప్రణీత్‌రెడ్డి



బాలినేని ఏర్పాటు చేసిన స్టాల్‌లో ముస్లిం సోదరులకు మంచినీరు,బాదంపాలు పంపిణీ చేస్తున్న కార్యకర్తలు

- ఒంగోలు ఈద్గా వద్ద మంచినీరు, కూల్ డ్రింక్స్ స్టాల్స్ ఏర్పాటు చేసిన ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

ఒంగోలు సబర్బన్: ముస్లిం సోదరులు ఎంతో ప్రతిష్టాత్మకంగా, భక్తి శ్రద్ధలతో చేసుకునే రంజాన్ పర్వదినాన్ని గురువారం నిర్వహించారు. బుధవారం రాత్రి నెలవంక కనిపించటంతో ఒంగోలు నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. తెల్లవారు జాము నుంచే ముస్లింలు మసీదులకు వెళ్ళి ప్రార్థనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా అత్యంత వైభవంగా రంజాన్ పండుగను నిర్వహించారు. ఈద్ ముబారక్ అంటూ ప్రతి ఒక్కరికీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రత్యేకంగా ఈద్గాల వద్ద ప్రత్యేకంగా రంజాన్ ప్రార్థనలు నిర్వహించారు. జిల్లా కేంద్రం ఒంగోలు నగరంలోని కొణిజేడు బస్టాండ్ సెంటర్‌లోని ఈద్గా వద్దకు వేలాదిగా ముస్లిం సోదరులు చేరుకొని ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. నగరంలోని పత్తివారి వీధిలో ఉన్న చిన్న మసీదులో ఉంటున్న ఆలీం కొణిజేడు బస్టాండ్ సెంటర్‌లోని ఈద్గా వద్ద ఉపవాస దీక్షలు విరమింపజేస్తున్నట్లు ప్రకటించారు. ఈద్గా కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జిలానీ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఎస్‌కే అబ్దుల్ రషీద్, ఎస్‌కే అన్వర్, ఎస్‌కే.గౌస్, ఎస్‌కే యాసిన్, ఎస్‌కే కలాం ఆధ్వర్యంలో నమాజ్ నిర్వహించారు.

ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేసిన బాలినేని..

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి ఈద్గాలో నిర్వహించే ప్రత్యేక ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆరుకు పైగా ప్రత్యేకంగా స్టాల్స్‌లో మంచినీరు, కూల్ డ్రింక్స్, బాదం పాలు ఏర్పాటు చేసి దాహాన్ని తీర్చారు.ఈద్గా వద్ద ప్రార్థనలకు మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి, ఆయన తన యుడు, యువ నేత ప్రణీత్ రెడ్డిలు ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ముస్లిం సోదరులను ప్రేమపూర్వకంగా ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.

ఒంగోలు సెంట్రల్: స్థానిక గద్దల గుంట ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థన అనంతరం రంజాన్ దావత్‌ను మాంటిస్సోరి విద్యా సంస్థ అందించారు. ఈద్ ముబారక్ అంటూ వారికి శుభాకాంక్షలు తెలిపి ఎండకు సేద తీరేందుకు పలు రకాల పండ్లను అందించారు. సంస్థ డైరెక్టర్ శబరీ నాథ్, ప్రిన్సిపాల్ నూరుద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ నరేష్, సిబ్బంది బాష, రాజేష్, రవి కిరణ్ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్

మద్దిపాడు: మండలంలోని మసీదుల్లో రంజాన్ పండగ సందర్భంగా ముస్లింలు గురువారం ప్రార్థనలు నిర్వహించారు. పేష్ ఇమామ్‌లు అల్లా ప్రవచనాలను వివరిస్తూ మానవ జాతి పయనించాల్సిన మార్గాలను బోధించారు. రంజాన్ పండుగ సందర్భంగా పేదలకు ధన సహాయం చేశారు. ముస్లిం సోదరులు తమ స్నేహితులను ఆహ్వానించి వారికి స్వీటు, బిర్యానీ తినిపించి సందడి చేశారు. మద్దిపాడు, వెల్లంపల్లి, ఇనమనమెళ్లూరులోని ఈద్గాల వద్ద పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు చేరి ప్రార్థనలు నిర్వహించారు.

కొత్తపట్నం: రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈద్గా మైదానం ముస్లిం పెద్దలు, చిన్నలతో కిటకిటలాడింది. నెల రోజులు పాటు ఉపవాసం ఉండి మొక్కులు చెల్లించుకున్నారు. కొత్తపట్నంలో మస్జిద్-ఎ-మహమూదీయ, అల్లూరులో మస్జిద్-ఎ-అహమ్దీయ, రంగాయపాలెంలో మస్జీద్-ఎ-నూర్, ఈతముక్కలలో మదీన-మస్దీన, మడనూరులో మదీన-మస్దీనలో ఆయా మసీద్ ప్రవక్తలు దైవసందేశాన్ని వివరించారు. నెల రోజులు పాటు ఉపవాసం ఉండి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా మసీద్ సంబంధించిన ఈద్గా దగ్గరకు వెళ్లి నమాజ్ జరుపుకున్నారు. శాంతి భద్రతలు కాపాడేందుకు ఎస్సై బి. సాంబశివరావు ఈద్గా, మసీద్‌లు దగ్గర ఒక్కోక కానిస్టేబుల్‌ను నియమించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించారు.

ఈతముక్కల మసీద్ ప్రెసిడెంట్ షేక్ నజీర్‌బాషా, ముస్లిం పెద్ద షేక్ బాజీ, షేక్ కాజావలి, షేక్ ఇమాన్ సాహెబ్, పటాన్ సలీమ్, షేక్ సుభాని, షేక్ మౌలాలి, షేక్ కాలేషా, సయ్యద్ బాబావలి, అజీమ్, కరిముల్లా, సలీం పాల్గొన్నారు.

సంతనూతలపాడు(చీమకుర్తి): మండలంలోని ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సంతనూతలపాడు లోని ఈద్గాలో మత పెద్దల ఆధ్వర్యంలో జరిగిన ప్రార్థనల్లో పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. బంధువులు, స్నేహితులతో విందు ఏర్పాటు చేసుకుని.. దానధర్మాలు చేశారు.



కొత్తపట్నంలో ఈద్గా దగ్గర ముస్లింల ప్రార్థనలు



సంతనూతలపాడు: ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనల్లో ముస్లింలు

క్లుప్తంగా

అక్కచెల్లెమ్మలే స్టార్ క్యాంపెయినర్లు



ఎన్నికల ప్రచారంలో మేరుగు చందన్ నాగ్

చీమకుర్తి రూరల్: మండలంలోని చంద్రపాడు ఎస్సీ కాలనీలో 'గడపగడపకు మన నాగార్జున అన్న' ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున తనయుడు బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మేరుగు చందన్ నాగ్ హాజరయ్యారు. సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరిన సందర్భంగా మీరంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి, జగన్ మోహన్ రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, సంతనూతలపాడు నియోజకవర్గంలో పార్టీని గెలిపించాలని కోరారు. వాకా సంజీవరెడ్డి, సర్పంచ్ కొమ్ము ఏలియా మోపూరి సుబ్బారెడ్డి, వెంక రెడ్డి జెడ్పీటీసీ శ్రీనివాసరావు, కౌన్సిలర్ గంగయ్య, శ్రీధర్ల శేషు, శివ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామికి రజిత హారం



ఒంగలు మెట్రో: వేదాలను రక్షించడానికి ఆవిర్భవించిన విష్ణు భగవానుని ప్రథమ అవతారాల్లో గురువారం జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. కొప్పోలు వాస్తవ్యులు బసవయ్య సుధారాణి దంపతులు చెన్నకేశవ స్వామికి 300 గ్రాములు రజిత లక్ష్మీ హారం సమర్పించారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి



కొత్తపట్నంలో కార్యకర్తల ఎన్నికల ప్రచారం

కొత్తపట్నం: సంక్షేమ పథకాలు ఇంటికి చేరాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని పార్టీ నాయకులన్నారు. గురువారం కొత్తపట్నం ఒకటో వార్డులో ప్రచారం నిర్వహించారు. అలాగే ముస్లిం పాలెం, యాదవ పాలెం, చాకలి పాలెంలో ప్రచారం చేశారు. తంబి కాంతారావు, కోడూరి శ్రీను, తంబి సురేష్, మోటుపల్లి బాబు, తంబి వెంకటేశ్వర్లు, పురిణి రామలింగా రెడ్డి, ద్వారం నాగరాజు, మాకాని ఏడుకొండలు, పుచ్చలపల్లి వెంకటస్వామి, గౌరవరపు మాధవ, పురిణి వెంకటేశ్వర్లు, కుమ్మరి కోటయ్య పాల్గొన్నారు.

రహదారుల్లో తనిఖీలు చేపట్టాలి

ఒంగోలు సబర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో రహదారుల వెంట ముమ్మరంగా తనిఖీలు చేపట్టాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఈబీ) రాష్ట్ర జాయింట్ కమిషనర్ బత్తుల అరుణ్ రావు జిల్లా ఎస్ఈబీ అధికారులను ఆదేశించారు. ఒంగోలులోని ఎస్ఈబీ కార్యాలయంలో గురువారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమీక్షలో మాట్లాడారు. నాటు సారా కాసే పాత నేరస్తులపై నిఘా కొనసాగించాలని, తయారీకి వినియోగించే ముడిపదార్థాలు నిర్వీర్యం చేయాలని ఆదేశించారు. ఈఎస్ రవి కుమార్, మార్కాపురం ఏఈఎస్ డీఎస్ దుర్గా ప్రసాదు, హెడ్ క్వార్టర్స్ ఏఈఎస్ జీ.నరసింహారావు, ఎస్ఈబీ సీఐలు, డీటీఎఫ్ ఎస్సైలు, ఇంటెలిజెన్స్ వింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఉపాస్‌లో అరుదైన శస్త్ర చికిత్స



మాట్లాడుతున్న వైద్యులు

ఒంగోలు అర్బన్: ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల సౌజన్యంతో యశోద ఆసుపత్రి వైద్యులు విశ్వనాథ శర్మ అనే వ్యక్తికి గుండె నుంచి రక్తం సరఫరా అయ్యేన నాళం రెండుగా చీలడం గుర్తించి.. యశోద ఆసుపత్రి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స చేసి రోగి ప్రాణాలను కాపాడారు. గురువారం ఉపాస్ ఆసుపత్రిలో.. ఆపరేషన్ చేసిన యశోద ఆసుపత్రి డాక్టర్ శర్మతో పాటు ఉపాస్ వైద్యులు వివరాలను తెలిపారు. గుండె నొప్పితో ఉపాస్‌కు వచ్చిన రోగికి సంబంధించి అత్యవసర బృహద్ధమిని విచ్ఛేదనం జరిగినట్లు డాక్టర్ సత్య శ్రీధర్ గుర్తించి సకాలంలో యశోద ఆసుపత్రికి పంపడంతో వైద్యుల బృందం అరుదైన శస్త్ర చికిత్స చేసి ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు. పలు విభాగాలు ఉన్న హాస్పిటల్స్ కావడంతో ప్రాణాలను కాపాడగలిగామన్నారు. సమావేశంలో ఉపాస్ ఎండీ డాక్టర్ అనిల్‌కుమార్, శ్రీధర్ చివుకుల పాల్గొన్నారు. ఆపరేషన్ చేయించుకున్న విశ్వనాథ శర్మ వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

రాజ్యాంగాన్ని కాపాడటమే పూలేకి నివాళి



ఒంగోలు: నివాళులర్పిస్తున్న బహుజన సంఘు బాధ్యులు



ఈతముక్కలలో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు



ఒంగోలు: నివాళులు అర్పిస్తున్న బహుజన టీచర్స్ అసోసియేషన్ బాధ్యులు



ఒంగోలు: నివాళులర్పిస్తున్న కేవీపీఎస్, జేవీవీ బాధ్యులు



చీమకుర్తి: నివాళులర్పిస్తున్న నాయకులు

ఒంగోలు సెంట్రల్: కుల వ్యవస్థతో పాటు మనుస్మృతిని వ్యతిరేకించి రాజ్యాంగాన్ని కాపాడుకోవటమే మహాత్మా జ్యోతిబా పూలేకి ఇచ్చే నివాళి అని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు అట్లూరి రాఘవులు, జేవీవీ ప్రధాన కార్యదర్శి సీహెచ్ జయప్రకాశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాం అన్నారు. నూతన కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న విగ్రహానికి నివాళులర్పించారు. జేవీవీ ప్రధాన కార్యదర్శి సీహెచ్ జయ ప్రకాశ్, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు సంజీవరావు, అల్లూరి ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో..

ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంచి పుస్తకం దుకాణం వద్ద జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్ రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సంయుక్త కిషాన్ మోర్చ జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, సీపీఎంఎల్ రెడ్ స్టార్ కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, ఐఎల్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు దాసరి సుందరం, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరువది సుబ్బారావు, నాయీ బ్రహ్మణ సంఘం నాయకులు ధరణికోటి లక్ష్మీ నారాయణ, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ పేరయ్య, బహుజన కెరటాల నాయకుడు చప్పిడి కోటేశ్వరరావు, ప్రముఖ రచయిత కత్తి కల్యాణ్, రచయిత ధర్నాసి చిరంజీవి, బహుజన రచయిత రెబ్బవరపు ఉదయ్, సీనియర్ కమ్యూనిస్ట్ లింగ వెంకటేశ్వర్లు, కార్మిక నాయకులు వి. శివరావు, వివిధ సంఘాల నాయకులు సుబ్బరావు, పాలడగు రమేష్, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు వీర భద్రాచారి, ఇన్సాఫ్, రాష్ట్ర అధ్యక్షుడు ఎ. సలార్ తదితర సంఘాల నాయకులు పాల్గొని జోహార్ మహాత్మ జ్యోతిబా పూలే కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాడుదాం, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం , ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం అంటూ నినాదాలు చేశారు.



ఒంగోలు సంతపేటలో పూలేకు నివాళులర్పిస్తున్న ఎంఈఎఫ్ బాధ్యులు

ఘనంగా జ్యోతిబా పూలే జయంతి

చీమకుర్తి: మహాత్మా జ్యోతిబా పూలే బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందించిన సేవలు మరువలేనివని సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. పూలే జయంతి సందర్భంగా గురువారం చీమకుర్తిలోని పోలీస్ స్టేషన్ వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే చేసిన సేవలను కొనియాడుతూ గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, బడే అయ్యపరెడ్డి, కౌన్సిలర్లు పాటిబండ్ల గంగయ్య, తప్పెట బాబూరావు, గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డి, గోపురపు చంద్ర, పాలడుగు సుబ్బారావు స్థానికులు పాల్గొన్నారు.

బీసీ సంఘాల ఆధ్వర్యంలో..

బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. బత్తుల మల్లికార్జున, మర్రి లక్ష్మీనారాయణ, పేరం శ్రీనివాసరావు, ఇస్తర్ల శంకర్, స్థానికులు పాల్గొన్నారు.

కొత్తపట్నం: మూఢ నమ్మకాలను పారదోలి, విద్యా కాంతులను వెదజల్లిన మహాత్మజ్యోతిబా పూలే శ్లాఘనీయుడని స్కూల్ మాజీ చైర్మన్ కసుకుర్తి శ్రీనివాసరావు అన్నారు. ఈతముక్కల బస్టాండ్ సెంటర్‌లో ఉన్న బీఆర్ అంబేడ్కర్ విగ్రహం దగ్గర జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. పూలే చిత్ర పటానికి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దళిత వాడల్లో పాఠశాలలను ఏర్పాటు చేసి, వితంతువులకు పునర్వివాహం చేసే విధంగా పోరాటం చేశారన్నారు. మహిళలను విద్యావంతులను చేసి అన్ని రంగాల్లో ముందుకు నడిపి ప్రోత్సహించారన్నారు. సామాజిక సహోదయ వేదిక రాష్ట్ర కార్యదర్శి గడ్డం అమృత పాణి మాట్లాడుతూ అనేక రుగ్మతలపైన, సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, విద్య ద్వారానే చీకటిని పారదోలవచ్చని, విజ్ఞానవంతమైన సమాజం నిర్మించవచ్చని బోధించిన వీరుడు జ్యోతిరావు పూలే అని వివరించారు. రాజుపాలెం ఎంపీటీసీ సభ్యుడు ఉప్పుటూరి కోటేశ్వరరావు, రజక సంఘ సభ్యులు బ్రహ్మయ్య, సోషల్ మీడియా కన్వీనర్ స్వర్ణ సుబ్బారావు, ఎమ్మార్పీఎస్ నాయుకులు గడ్డం రామాంజనేయులు, నల్లగుట్ల మోహన్‌రావు, మద్దిరాల యేసేబు, బీసీ నాయుకులు జాజుల శ్రీనివాసరావు, పూరిమెట్ల కోటేశ్వరరావు, పిల్లి అంజయ్య, దోనేపూడి ప్రేమ్‌కుమార్, లింగంగుంట కోట్లు, స్వర్ణ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఒంగోలు సెంట్రల్: మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎంఈఎఫ్) ఆధ్వర్యంలో సంతపేటలోని కార్యాలయం వద్ద జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సంఘ సంస్కర్తగా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు బొంత ఏసుదాసు, రాష్ట్ర కార్యదర్శి రవిరాజ్ కుమార్, జిల్లా నాయకులు టి. అమృత కిషోర్, ఎల్. కోటేశ్వరరావు, తేళ్ల జాలారావు, ప్రకాశ్ బాబు, పి. శ్యాం ప్రసాద్, ఇస్రాయిల్, సుసన్నకుమార్, ఎం. బాచి అన్నా పాల్గొన్నారు.

జిల్లా బహుజన టీచర్స్ ఆధ్వర్యంలో..

పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు పత్రె వెంకటరావు, జిల్లా ఎంఈఓల శాఖ జిల్లా అధ్యక్షుడు బత్తుల నాగేంద్ర వదన్, మద్దిరాల శరత్ చంద్రబాబు, మిరియాల వెలుగొండయ్య, లేళ్లపల్లి కృపాజయం, శ్రీనివాసులు, నూకతోటి సుబ్బారావు, గద్దల యాకోబు, రామక్రిష్టారావు, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, సేవా స్తంభ నాయకులు సీహెచ్ సుధీర్, కోటేశ్వరరావు, బాలాజీ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు జంధ్యాల శంకర రావు గారి కుమారులు జంధ్యాల వెంకట చలపతి శర్మ మరియు జంధ్యాల శ్రీనివాస శర్మ నంజాయిషీ మేరకు, మా క్లయింట్లు తాత గారు దిగువ షెడ్యూలు ఆస్తి ని 19-02-1966 లో కొనుగోలు చేసి ఉన్నారు. సదరు ఆస్తికి ఈశాన్యం వైపు బావి కలదు. సదరు బావి గురించి O.S 313/1968 దావా ఒంగోలు మునసబు కోర్టులో జరిగి నా క్లయింట్లు తాతగారు 26.06.1970 న డిక్రీ పొంది ఉన్నారు. సదరు డిక్రీ పై ప్రతివాదులు అప్పీలు A.S 213/1972 కు వెళ్ళగా 19.11.1975 న కొట్టి వేశారు. ఇట్టి సందర్భంలో మా క్లయింట్లు కు తూర్పు పక్కన ఇటీవల ఇల్లు పడగొట్టి మా క్లయింట్లు తాలుకూ బావి కూల్చుతామని బహిరంగ ప్రకటన చేయుచున్నారు. అట్లు మా క్లయింటు కి హక్కుగా గల బావి దానికి సంబంధించిన దారి హక్కుకు భంగం కలిగించదలిచిన వారిపై మా క్లయింట్లు తీసుకొనబోవు సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు అవుదురు అని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియచేయడమైనది.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా, ఒంగోలు కార్పోరేషన్, ఒంగోలు సబ్ రిజిస్ట్రార్, కొత్తపేట డోరు నెం : 8-3-47 రు, 1 వ వార్డ్, 7 వ బ్లాక్ టిఎస్. నెం. 303 రు **తూర్పు :** చివుకుల ప్రసాద్, లలితమ్మ గార్ల ఆస్తి **దక్షిణం :** మున్సిపల్ రోడ్ **ఉత్తరం :** చివుకుల కామేశ్వరమ్మ, వగైరాల ఆస్తి **పడమర:** కొల్లిపల్లి సురేష్ గారి ఆస్తి

ఈ ఆస్తి సుమారు 30 గదుల 36 చ.అడుగులతో పాటు ఈ ఆస్తికి ఈశాన్యం మూల జాయింట్ బావి, దానికి పోవు హక్కులు.

ఇట్లు : అక్కిరాజా నిర్మల్, న్యాయవాది
9-1-7, లంకలి బిల్డింగ్ , కోర్టు వీధి,
ఒంగోలు-523002, ఫోన్ నెం:9848546050

వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యం

మద్దిపాడు: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుదామని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి సంతనూతలపాడు నియోజకవర్గ ఇన్‌చార్జి మేరుగ నాగార్జున అన్నారు. గురువారం మల్లవరం గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ మేనెలలో జరగబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ శ్రేణులు మరోమారు జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడానికి పని చేస్తున్నాయన్నారు. పచ్చ మందకు ఊపిరి ఆడడంలేదని పట్టు మని పది మంది కూడా కనిపించడం లేదన్నారు. బీజేపీ, జన సేన పార్టీ కార్యకర్తలు కకావికలమై పోయారని.. అది కేవలం మోసపు తెలుగు దేశం పార్టీ కూటమి అన్నారు. టీడీపీలోని నాయకులే జనసేన, బీజేపీలోకి వెళ్లి అపార్టీల ద్వారా సీట్లు తెచ్చుకుంటారని ఇందుకు బీజేపీ చిన్నమ్మ వత్తాసు పలుకుతూ వారికి సీట్లు కేటాయింపులు చేస్తున్నారని విమర్శించారు. ఎవరు ఎన్ని పొత్తులతో వచ్చినా సింహం సింగిల్‌గా వేటాడుతుందని, వచ్చే ఎన్నికల తరువాత పచ్చ మూక కనిపించే పరిస్థితి లేకుండా పోతుందని జోస్యం చెప్పారు. ఏటికి వచ్చి ఓడ మల్లయ్య అని ఏరు దాటి బోడి మల్లయ్య అనే రకం చంద్రబాబు అన్నారు. పక్క రాష్ట్రంలో నివాసం ఉంటూ ఈరాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేస్తానంటున్న వ్యక్తిని ఎలా నమ్మాలంటూ ప్రశ్నించారు. ముందుగా మంత్రి మల్లవరం చేరుకోగా ఆయనకు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షుడు మందవ అప్పారావు, ప్రధానకార్యదర్శి ఎంపీటీసీ వాకా కోటిరెడ్డి, మోరబోయిన సంజీవరావు, సీనియర్ నాయకులు గుడ్డపాతల రవి, జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బెజవాడ రాము, గ్రామ సర్పంచ్ నారా సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ నారా విజయ లక్ష్మి, అంజిరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



మల్లవరంలో ప్రసంగిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

ఓటమి భయంతోనే దామచర్ల రెచ్చగొట్టే చర్యలు

- మీడియా సమావేశంలో మేయర్ గంగాడ సుజాత



మాట్లాడుతున్న మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు, మహిళా నాయకులు

ఒంగోలు: ఓటమి భయంతోనే దామచర్ల జనార్దన్ రెచ్చగొట్టే చర్యలకు పాల్పడ్డారని నగర మేయర్ గంగాడ సుజాత విమర్శించారు. గురువారం స్థానిక వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2019 ఎన్నికలకు ముందు కమ్మపాలెం వద్ద చేసిన అరాచకం మరువకముందే మరలా అరాచకం సృష్టించడం బాధాకరమన్నారు. గెలుపు కష్టం అని భావించి చివరకు మహిళలు క్యాంపెయిన్ చేస్తుంటే వారిపైకి దాడికి ఉసిగొల్పడం కూడా రాజకీయమేనా అంటూ విమర్శించారు. చప్పిడి ప్రభావతి జన్మభూమి కమిటీ సభ్యురాలు అని తెలిసిందని, అందువల్లే ఆమెతో పక్కా ప్లాన్ ప్రకారం దాడిచేయించారన్నారు. 12 సంవత్సరాల తరువాత తొలిసారిగా 5వ నెల గర్భిణి అయిన ఒక ఎస్సీ మహిళపై దాడిచేయడంలో ఆంతర్యం ఏమిటన్నారు. మరో మహిళ ప్రసవం అయి నాలుగు నెలలు అయిందని, ఆమె పట్ల కూడా అమానుషంగా వ్యవహరించడం పోలీసు అధికారులు పరిశీలించాలన్నారు. 39వ డివిజన్ కార్పొరేటర్ గోలి లక్ష్మీ కోటేశ్వరమ్మ మాట్లాడుతూ శ్రీకావ్య దుస్తులను చించివేయడంలో ఆంతర్యాన్ని గమనించాలన్నారు.

కార్పొరేటర్ టీడీపీలోకి వెళ్లాలనే పక్కా ప్లాన్‌తోనే ఎటువంటి అభివృద్ధి పనులు జరగకుండా అడ్డుపడ్డారని, నేడు టీడీపీ కండువా కప్పుకున్నారన్నారు. ఇటువంటి మాటలు మాట్లాడటం సభ్యత కాదని, సంస్కారవంతంగా మాట్లాడాలన్నారు. మేదర కార్పొరేషన్ చైర్మన్ కేతా లలిత నాంచారమ్మ, కార్పొరేటర్లు తాడి కృష్ణలత బేతంశెట్టి శైలజ, కొప్పెర్ల కమల, వైఎస్సార్ సీపీ జోన్, జిల్లా, నగర బడుగు ఇందిర, అధ్యక్షులు తమ్మినేని మాధవి, చింతగుంట్ల సువర్ణ, గోనుగుంట రజని, కేవీ శేషమ్మ, శ్రీదేవి తదితరులు ఈ చర్యలను ఖండించారు.

49వ డివిజన్‌లో టీడీపీకి షాక్



పార్టీలో చేరినవారిని కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న బాలినేని

ఒంగోలు: స్థానిక 49వ డివిజన్‌లో టీడీపీకి బలమైన షాక్ తగిలింది. స్థానిక శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా బాలినేని నివాసంలో బత్తుల కాశయ్య యాదవ్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి యాదవ సామాజిక వర్గానికి చెందిన 50 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ అండగా ఉండటం, ప్రతి ఒక్కరిని గౌరవించే పార్టీ మనది అన్నారు. పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్న మన పార్టీపై పెత్తందారుల పార్టీలు విష ప్రచారం చిమ్ముతున్నాయన్నారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తాము టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరిన సీహెచ్ రమణయ్య, బొడ్డు వెంకట కొండయ్య, వేల్పుల బాలాంజనేయులు, నాలి వెంకట సుబ్బయ్య, పిల్లి నాగరాజు, నాలి ఆంజనేయులు, మెట్టెల వెంకట రాజు, మెట్టెల నారాయణ, వేలర్పుల పెద ఆంజనేయులు, మేకల జగదీష్, యరా నాగరాజు, యరా వుల్‌రాజు, రమణబోయిన వెంకటేశ్వర్లు, యార బండెయ్య, యార శేఖర్, మేకల తిరుపతయ్య, మెట్టెల ఆంజనేయులు, వేల్పుల వెంకటేశ్వర్లు, తెల్లగోళ్ల ఆంజనేయులు కుటుంబ సభ్యులకు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి స్వయంగా పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. 49వ డివిజన్ కార్పొరేటర్ అంగిరేకుల గురవయ్య, డివిజన్ ఇన్‌చార్జి కొల్లూరి శ్రీనివాసులు, డివిజన్ అధ్యక్షుడు సుబ్బయ్య, హరికృష్ణ, నారాయణ, నాగేశ్వరరావు, బత్తుల సింగయ్య తదితరులు పాల్గొన్నారు.